# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

సోమవారం | 29 | అక్టోబర్ | 2024 పేజీలు: 6


## హెూం మంత్రి అనితని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం అక్టోబర్ 27 మనం న్యూస్: రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత గారిని తమ నివాసంలో జనసేన పార్టీ విశాఖపట్నం అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. శాంతి భద్రతలు, మహిళలు భద్రత పై నిరంతరం శ్రమిస్తున్న మంత్రివర్యులు అనిత గారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విశాఖ-విజయవాడ మధ్య ఎయిరిండియా, ఇండిగో

# విమాన సర్వీసులు

**వైజాగ్ ఎయిర్ పోర్టులో ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి కేశినేని శివనాథ్**

**రాష్ట్రంలో విమానయన రంగం అభివృద్ధి పై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారు : ఎంపి కేశినేని శివనాథ్**



విశాఖపట్నం అక్టోబర్ 27 మనం న్యూస్ : అమరావతి రాజధాని ప్రాంతానికి విమాన సర్వీసుల కనెక్టివిటీ పెరిగితే వ్యాపారస్తులకి, ప్రజలకి మరింత సౌకర్యంగా వుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో విమానయన రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇక కేంద్రం నుంచి ప్రధాన మంత్రి మోదీ, పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అందుకు ఎంతో సహకరిస్తున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం విశాఖపట్నం- విజయవాడ మధ్య రెండు కొత్త విమాన సర్వీసులను కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి కేశినేని శివనాథ్ రన్ వే పై జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో ఒకటి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసుకాగా.. మరొకటి ఇండిగో సర్వీసు. ముందుగా ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ ప్రయాణీకులకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి కేశినేని శివనాథ్ బోర్డింగ్ పాస్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అమరావతి- ఆర్థిక రాజధాని వైజాగ్ మధ్య అనుసంధానం మరింత పెంచడం ఎంతో ఆనందంగా వుందున్నారు. ఈ అనుసంధానం వల్ల ప్రజా రవాణా, రాష్ట్ర ఆర్థిక ప్రగతి దొహదపడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు..ఇప్పటి వరకు వైజాగ్‌కి

..మిగతా 2లో




## మారుమూల ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధికి

# ఏసీఏ మార్క్ చూపిస్తాం

**యువతలో దాగి ఉన్న క్రికెట్ స్ఫూర్తిని వెలికి తీసేందుకు చర్యలు**

**విశాఖ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమణాలతో కూడిన వసతులు కల్పిస్తాం**

**రాష్ట్రంలో మూడు చోట్ల సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ కార్యాలయాలు ఏర్పాటు**

**ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్**

విశాఖపట్నం, అక్టోబర్ 27 మనం న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో గ్రామ స్థాయి యువతలో దాగి ఉన్న క్రికెట్ స్ఫూర్తిని వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడించారు. విశాఖపట్నం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్‌బాబు, ఉపాధ్యక్షులు పి.వెంకట రామ ప్రశాంత్, జాయింట్ సెక్రెటరీ పి.విష్ణుకుమార్‌రాజు, ట్రెజరర్ డి.శ్రీనివాస్, కౌన్సిలర్ దంతు గౌర్ విష్ణు తేజ్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. క్రికెట్‌ను అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అరకు లాంటి మారుమూల ప్రాంతాల్లో కూడా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మార్క్‌ను

..మిగతా 2లో

## ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఆమ్రపాలి

**ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు..**



విశాఖపట్నం అక్టో బర్ 27 మనం న్యూస్: తెలంగాణ నుంచి ఇటీవల ఏపీ క్యాడర్‌కు వచ్చిన ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమ్రపాలిని ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీసీఎండీగా ప్రభుత్వం నియమించింది. ఏపీ టూరిజం అథారిటీ సీఈఓగాను పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణిమోహన్‌ను బదిలీ చేసి.. సాధారణ పరిపాలనశాఖలో సర్వీసుల

..మిగతా 2లో

## స్టీల్ ప్లాంట్ కార్మికులకు జీతాలు ఇవ్వకుండా, ప్లాంట్‌ను ముంచేసే చర్యలు వెంటనే నిలిపివేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు**




విశాఖపట్నం అక్టోబర్ 27 మనం న్యూస్: కేంద్ర బిజెపి ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులకు జీతాలు ఇవ్వకుండా యాజమాన్యానికి ఆంక్షలు విధించడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తీవ్రంగా వ్యతిరేకించారు. జగదాంబ జంక్షన్ దరి నండూరి ప్రసాదరావు భవనంలో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్‌మీట్‌లో జగ్గునాయుడు పాల్గొని మాట్లాడుతూ ఆఫీసర్లకు, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలివ్వకుండ ఆర్థికంగా దెబ్బతీసే కుట్రలు కేంద్ర బిజెపి ప్రభుత్వం చేపట్టడం దుర్మార్గం. ఉద్యోగులు, కార్మికులు వారంతటవారే ఉద్యోగం వదిలిపోయేలా చేసి ప్లాంట్‌ను ముంచేసే కుట్రలకు పూనుకుంది. ఈ కుట్రలను వెంటనే విడనాడాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. జీతాలు ఆఫీసర్లకు,పర్మినెంట్ కార్మికులకు15రోజులకు ఒకసారి జీతాలు ఇచ్చేవారు. దీపావళి పండగ వచ్చింది .నేటికీ జీతాలు లేవు. దసరాపండుగకు బోనస్ 26వేలు వచ్చేది వాటిని చెల్లించలేదు. హెచ్.ఆర్.ఏ 7వేల మంది కటింగ్ చేసారు. 5500 మంది కుటుంబాలకు కరెంటు ఛార్జీలు

..మిగతా 2లో




విశాఖ-విజయవాడ మధ్య ఎయిరిండియా, ఇండిగో

# విమాన సర్వీసులు

మొదటి పేజీ తరువాయి...

ఒక విమాన సర్వీసు మాత్రమే వుండగా, ఇప్పుడు మరో రెండు విమాన సర్వీసులు అందుబాటులోకి రావటం ప్రయాణీకులకి ఎంతో సౌకర్యంగా వుంటుందన్నారు. ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్.. ఉదయం 9.35 గంటలకు విశాఖపట్నంలో ప్రారంభమై, 10.35 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రాత్రి 7.55 గంటలకు బయలుదేరి, 21.00 గంటలకు విశాఖ చేరుతుంది. అలాగే ఇండిగో సర్వీసు రోజూ రాత్రి 19.15 గంటలకు విజయవాడలో బయలుదేరి, 20.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 20.45 గంటలకు బయలుదేరి, 21.50 గంటలకు వైజాగ్ కు చేరుకుంటుందని తెలిపారు.

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ భోగాపురంలో అంతర్జాతీయ స్థాయి ఎయిర్ సర్వీసెస్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. 500 ఎకరాలలో ఏవియేషన్ సర్వీసులు, సౌకర్యాల కోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖ నుంచి ఎయిర్ కనెక్టివిటీ విస్తరణకు కృషి చేస్తున్నామని చెప్పారు. భోగాపురం విమానాశ్రయం బ్రైట్ స్పాట్‌గా మారుతుందన్నారు. వారణాసి, అయోధ్యకు విమాన సర్వీసుల ఇవ్వాలని ప్రతిపాదన ఉందన్నారు. విశాఖ నుంచి వీలైనన్ని కొత్త సర్వీసులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. విజయవాడ %-% విశాఖ మధ్య రెండు నూతన సర్వీసులు అందుబాటులోకి రావడంతో టిక్కెట్ ధరలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమం లో విశాఖపట్నం పశ్చిమ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు తో పాటు ఎయిర్ పోర్ట్ అథారిటీ నాయకులు పాల్గొన్నారు

## ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఆమ్రపాలి

మొదటి పేజీ తరువాయి...

వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోల భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్మికశాఖ ముఖ్యకార్యదర్శిగా వాణీ ప్రసాద్‌ను నియమించారు. కార్మికశాఖ అదనపు బాధ్యతల నుంచి ఎం.ఎం.నాయక్‌ను రిలీవ్ చేశారు. ఆరోగ్యం కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియమించారు. జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

# స్టీల్ ప్లాంట్ కార్మికులకు జీతాలు ఇవ్వకుండా, ప్లాంట్‌ను ముంచేసే చర్యలు వెంటనే నిలిపివేయాలి

మొదటి పేజీ తరువాయి...

భారీగా పెంచారు. కాంట్రాక్టు కార్మికులకు, హోంగార్డులకు, సెక్యూరిటీ గార్డులకు గత 3నెలలుగా జీతాలు చెల్లించలేదు. జీతాలు, హెచ్.ఆర్.ఏ, బోనస్ ఇవ్వడానికి స్టీల్‌ప్లాంట్ వద్ద డబ్బులు లేకకాదు. స్టీల్‌ప్లాంట్‌కు వస్తున్న ఆదాయాన్ని 440 కోట్లు ఫిక్సిడ్ డిపాజిట్లు చేసేసారు .70కోట్ల రూపాయలు ఖాతాలో వున్నాయి. డబ్బులు ఉండి జీతాలు చెల్లించటం లేదు. ఇది కేవలం స్టీల్‌మినిస్టరీ నుండి ఆదేశాలు వచ్చాయి గనుక చెల్లించడం లేదని స్పష్టంగా యాజమాన్యమే చెబుతున్నది. ఇది చాలా దుర్మార్గం. సంస్థ ఉత్పత్తిలో భాగస్వాములైన ఆఫీసర్లకు, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించకుండా అవమని చెప్పడమంటే ప్లాంట్‌ను దెబ్బతీసే చర్య. కేవలం కార్మికులను ఆర్థికంగా బలహీనపరిస్తే వారంతటవారే బయటకు పోతారని, ప్రభుత్వం పెట్టిన వి.ఆర్.ఎస్ పథకాన్ని సులువుగా అమలు చేయొచ్చన్న కుట్రలో భాగమేనన్నారు. కాంట్రాక్టు కాలం పూర్తయిన కాంట్రాక్టులను రెన్యువల్ చేయకుండా సుమారు 900 మంది కాంట్రాక్ట్ కార్మికులను బయట పెట్టారు. 50 సంవత్సరాల వయస్సు దాటిన వారిని మెడికల్ అన్ ఫిట్ పేరుతో బయటకు పంపే కుయుక్తులు పన్నారు. ఉద్యోగులను, కార్మికులను భారీగా తగ్గించి తమకు అనుకూలంగా ఉన్న కార్పొరేట్‌సంస్థలకు స్టీల్ ప్లాంట్ ను అప్పగించే బిజెపి కుట్ర స్పష్టంగా అర్థమవుతోంద న్నారు. స్టీల్‌ప్లాంట్‌ను అభివృద్ధి బాట, లాభాలు బాటపటిస్తామని చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు చెపుతున్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి చర్యలు "తాబేలు నడకలావుంటే ప్లాంట్‌ను ముంచేసే చర్యలు రాకెట్ వేగంతో ఉన్నాయి" ని దుయ్యబట్టారు. బిజెపి చర్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విశాఖ ఎంపి శ్రీభరత్, గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌లు తక్షణమే నిలువరించాలని డిమాండ్ చేసారు. తీవ్రంగా నష్టం జరగకముందే మీరు స్పందించాలని, కేంద్రం ముంచేసేక మీరు స్పందించిన ప్రయోజనం ఉండదన్నారు. తక్షణమే ఆఫీసర్ల , పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల జీతభత్యాలు అమలు చేయించాలని, సెయిల్‌లో విలీనం చేయించాలని లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఈ ప్రెస్‌మీట్‌లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యు లు వి.కృష్ణారావు, సీనియర్‌నాయకులు ఎం.సూరీ దులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధికి ఏసీఏ మార్క్ చూపిస్తాం

మొదటి పేజీ తరువాయి...

చూపిస్తామన్నారు. ప్లేయర్లు మెరుగైన శిక్షణ పొందేందుకు వీలుగా ఇటీవల బీసీసీఐ ఆధ్వర్యంలో బెంగుళూరులో ప్రారంభించిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కార్యాలయ తరహాలో రాష్ట్రంలో కూడా ఏసీఏ ఆధ్వర్యంలో సౌత్ జోన్, నార్త్ జోన్, సెంట్రల్ జోన్లలో ఏర్పాటు చేస్తామన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వ సహాయ సహకారాలు మెండుగా ఉన్నాయి. విశాఖ స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీఏ కార్యదర్శి కె.పార్థసార్థి, ఉపాధ్యక్షులు డి.ఎస్.వర్మ, డి.సంజీవ్, చంద్రమౌళే శర్‌రావు, కోశాధికారి భోగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కార్యవర్గ సభ్యులతో సమావేశం

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి చర్యలు తీసుకోవడానికి వీలుగా ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్ బాబు




రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతో చర్చించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమై స్థానికంగా ఉన్న సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విజయనగరంలో ఉన్న నార్త్ జోనే క్రికెట్ అకాడమీని అప్ గ్రెడేషన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మిగిలిన 9 జిల్లాల క్రికెట్ అధ్యక్ష, కార్యదర్శులతో సోమవారం సమావేశం కానున్నారు.

# విలీన ముంపు మండల నిర్వాసితులకు న్యాయం చేయాలి

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ కు జమాల్ ఖాన్ విజ్ఞప్తి

చింతూరు ,మనం న్యూస్ అక్టోబర్ 27: విలీన మండలాల్లోని పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, వారికి వెంటనే పునరావాసం, పరిహారం అందించాలని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, తెలుగుదేశం నాయకులు మొహమ్మద్ జమాల్ ఖాన్ గాజువాక శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని వారి కి సమస్యల ను వివరించారు. జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో తరలి వచ్చి టీడీపీ నేతలు ముంపు మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అధికారుల నిర్లక్ష్యం గురించి శ్రీనివాస్ యాదవ్‌కు వివరించారు. జమాల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వరదల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు ఇళ్లు కోల్పోయి, ఆర్థికంగా నష్టపోతున్నారని, మన్యం ప్రజల పంట పొలాలు ప్రతి సంవత్సరం వరదలకు మునిగి పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.





### గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు చేసిన జమాల్ ఖాన్

జమాల్ ఖాన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టకపోవడం, సాగునీటి పథకాలు అందుబాటులో లేకపోవడం వల్ల వ్యవసాయం కష్టాల్లో పడిందని ,మన్యంలో అపార ఖనిజ సంపద దోపిడీ , ఇసుక దోపిడీ, మన్యాన్ని గంజాయి కి అడ్డాగా మార్చడం అంతే కాకుండా, వైసీపీ ప్రభుత్వం కళ్యాణమస్తు, షాదీ ముబారక్ వంటి పథకాలు ఆపేసి ముస్లిం మైనారిటీలు ను మోసం చేసిందని జమాల్ ఖాన్ గత ప్రభుత్వం పై తీవ్రంగా దుయ్యబట్టారు ఈ ప్రజా ప్రభుత్వంలో నైనా మా విలీన మండలాల ప్రజలకు కి , ముస్లిం మైనారిటీలకు మేలుచేసే విధంగా చర్యలు చేపట్టాలని వేడుకున్నారు

### తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ హామీ

ఈ సమస్యల కు సానుకూలంగా, నిశితంగా పరిశీలించిన పల్లా శ్రీనివాస్ యాదవ్, వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని పార్టీ మార్గదర్శకాలు ను దృష్టిలో పెట్టుకొని నా ప్రయత్నం గా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నయుడు దృష్టిలో పెడతానని త్వరలో ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల తెలుగుదేశం నాయకులు, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, అరకు పార్లమెంట్ ప్రతినిధి ఎడవల్లి భాస్కర్, మాజీ ఎంపీటీసీ పోడియం అప్పారావు , తెలుగుదేశం పార్టీ చింతూరు సీనియర్ నాయకులు శ్రీరామ్ మరి కొందరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రూ. 28కోట్లతో కేజీహెచ్ క్యాన్సర్ విభాగం ఆధునీకరణ

## సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద.




విశాఖపట్నం అక్టోబర్ 27 మనం న్యూస్. స్థానిక కింగ్ జార్జి ఆసుపత్రిలో క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్య చికిత్సను అందజేస్తున్నామని ఇందులో భాగంగా క్యాన్సర్ విభాగాన్ని ఆధునీకరించినట్లు కేజీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద తెలిపారు. ఆదివారం 30వ వార్డు సాలిపేట కమ్యూనిటీ హాల్లో చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన రొమ్ము క్యాన్సర్ అవగాహన శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ శివానంద్ మాట్లాడారు. కేజీహెచ్ లోని క్యాన్సర్ విభాగంలో 28 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన సాంకేతిక పరికరాలు సి. టి సిములెటర్ మరియు బ్రాకీ థెరపీ,లినాక్ మెషిన్లను సమకూర్చుకోగలిగినట్లు చెప్పారు.దీని సాయంతో క్యాన్సర్ వ్యాధికి మెరుగైన చికిత్సను అందజేస్తున్నామని ఐదు నుండి పది లక్షల రూపాయలు ఖర్చు కాగల వైద్యంకు

ఆసుపత్రిలో ఉచిత చికిత్స అందజేస్తున్నామని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రొమ్ము క్యాన్సర్ను మొదటి లేదా రెండో దశలో గుర్తించినట్లయితే వ్యాధి పూర్తిగా నయం కానుందని చెప్పారు చైతన్య స్రవంతి వాలంటీర్లు పాఠశాలల్లో అవగాహనా శిబిరాలు ఏర్పాటు చేసి రొమ్ము క్యాన్సర్ పై పిల్లలకి చైతన్యం కల్పించాలని కోరారు.రొమ్ముల్లో గడ్డలు ఏర్పడిన సందర్భంలో నొప్పి ఉన్నా లేకపోయినా మెమోగ్రామ్ పరీక్ష చేయించుకున్నట్లైతే వ్యాధి నిర్ధారణ కానుందని తెలిపారు. అక్కచెల్లెళ్ల కోసం త్వరలో రొమ్ము క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని దీన్ని మహిళలు వినియోగించు కోవాలని కోరారు. కేజీహెచ్ క్యాన్సర్ విభాగం హెడ్ డాక్టర్ పాండురంగ కుమారి మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు విరివిగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధిని నిర్ధారిస్తున్నామని క్యాన్సర్ నాలుగు స్టేజిల్లో ఉంటుందని మొదటి రెండు దశల్లో వ్యాధిని గుర్తిస్తే నయం అవుతుందన్నారు. మహిళలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా రొమ్ముల్లో గడ్డలు ఏర్పడిన సందర్భంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. చైతన్య స్రవంతి సేవా సంస్థ అధ్యక్షులుడాక్టర్ షరీన్ రహమాన్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా వివిధ వ్యాధులపై ఉచిత వైద్య. శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు ఎయిడ్స్, థైరాయిడ్ రొమ్ము క్యాన్సర్ పై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసామని అనుమానం వస్తే మహిళలు ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా స్క్రీనింగ్ చేసుకున్నట్లయితే వ్యాధి నిర్ధారణ అవుతుందని అందుకు తగిన చికిత్స ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.రొమ్ము క్యాన్సర్ ను నిర్లక్ష్యం చేయరాదని ప్రతీ ఏటా అక్టోబర్ నెలలో ఈ క్యాన్సర్ పై మహిళల్లో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రొమ్ము క్యాన్సర్ లక్షణాల బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో చైతన్య స్రవంతి ప్రతినిధులు విజయ, రుకీయబాను, శారద.అనసూయ తదితరులు పాల్గొన్నారు.



# జంగుడలో సిపిఎం మహాసభ

## నూతన సిపిఎం శాఖ కార్యదర్శి సుబ్బారావు ఏకగ్రేయ ఎన్నిక

అనంతగిరిఅక్టోబర్27(మనంన్యూస్ ): మండలంలో ఎగువశోభ పంచాయితీ జాముగుడ గ్రామంలో సిపిఎం పార్టీ శాఖమహాసభ ఆదివారం నిర్వహించి నూతన కార్యదర్శి సోమెల సుబ్బారావును ఏకగ్రేయంగ ఎన్నుకున్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా సిపిఎం పార్టీ నాయకులు జడ్పిటిసి దీసరి గంగరాజు పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీగా ప్రజాల సమస్యలపై నిత్యం పోరాడుతునే ఉన్నామని.గ్రామాల్లో ఎర్రజెండా బలపడిన నాడే గ్రామాల్లో సమస్యలకు నాంది పలుకుతుందని అన్నారు ఎగువశోభ పంచాయితీ పరిధిలో గల కాఫీ ప్లాంటేషన్ నుండి జాముగుడ మీదుగా కమలాపురం మీదుగా ఎగువశోభ పంచాయితీ కేంద్రంలో రోడ్డు నిర్మాణం కోసం నిధులు అలాగేసిసి రోడ్లు డ్రైనేజీలు చెక్ డ్యాం నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కికోరాడం జరిగిందని ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సాగర.రాజు, సోమేల గోవింద్,సాగర.మద్దు,సోమెల.మద్దు,సాగర ప్రసాద్, గణేష్ యువకులు పాల్గొన్నారు.

# కలిగొట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌కు ఆర్థిక సాయం

భీమునిపట్నం, అక్టోబర్ 27, మనం న్యూస్: ఫ్రెండ్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) టెస్ట్ కు సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్ధిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ నిమిత్తం రూ. 10 వేలు ను కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరాం ఎఫ్ ఈ ఎస్ సభ్యులకు అందచేశారు. ఆదివారం భీమునిపట్నం చిన్నబజార్ డచ్ వీధిలో గల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ కార్యాలయం లో ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామ్ ఎఫ్ ఈ ఎస్ వ్యవస్థాపకులు గంటా మోహనరావు మాష్టర్, ట్రెజరర్ బంటు అప్పారావు మాష్టర్, ఉపాధ్యక్షులు యాగంటి రమణ మాష్టర్, సెక్రటరీ రేఖ అప్పారావు మాష్టర్ లకు 10 వేల చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ శ్రీరాం మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క విద్యార్థి మెరిట్ టెస్ట్ పాసై ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్పు 4 సంవత్సరాలు పాటు ఉచితంగా పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# గీతంలో నేడు మహిళలు సాంకేతిక సమస్యలపై సదస్సు

మధురవాడ అక్టోబర్ 27 మనం న్యూస్ : సమాచార సాంకేతిక రంగం అభివృద్ధితో పాటు సామాజిక వేధికల ద్వారా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా ప్రత్యేక సదస్సును నిర్వహిస్తున్నట్లు గీతం మహిళా సాధికారిక విభాగం ఛైర్ పర్సన్ డాక్టర్ వి.బి.శ్రీవిద్య తెలిపారు. టెక్ మాంత్రిక్ ఐటి సంస్థతో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు రాష్ట్ర హెూమ్ శాఖామంత్రి వంగలపూడి అనిత తో పాటు స్త్రీ శిశు సంక్షేమం , గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణి, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ లతో పాటు విశాఖ నగర పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్, ఐటి రంగ నిపుణులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమ వ్యాఖ్యాత గా స్వర్గీయ మ్లెక్షగుండం విశ్వేశ్వరాయ మునిమనుమడు ఎమ్.జె.శ్రీకాంత్ వ్యవహరిస్తారని వెల్లడించారు. సదస్సులో ప్రధానంగా డీప్ ఫేక్ , మ్బైల్ హ్యాకింగ్, సోషల్ మీడియా దుర్వినియ్ఘెగం, స్పై కెమెరా ద్వారా మహిళల వేధింపులు వంటి అంశాలపై పోలీసు అధికారులు, ఐటి రంగ నిపుణులు చర్చిస్తారని పేర్కొన్నారు

# టీడీపీ సభ్యత్వం తీసుకున్న నాగోతి నాగమణి



భీమునిపట్నం, అక్టోబర్ 27, మనం న్యూస్: ఈ ఏడాది రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థినిగా పోటీచేసిన నాగోతి నాగమణి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. కుల పరంగా మంచి ప్రజా బలం కలిగిన నాగమణి టీడీపీ లో చేరడాన్ని అభిమానులు హర్షించారు. ఇప్పటికే ఆమె టీడీపీ తో కలసి అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. టీడీపీ తో కలసి పని చేయడం ఆనందం గా ఉందని అన్నారు.




# విద్యుత్ చార్జీలు, నిత్యావసరాల ధరలు తగ్గించాలి

## ఒకవైపు ఉచితంగా గ్యాస్ బండ ఇచ్చి -మరోవైపు విద్యుత్ చార్జీలు గుదిబండ మోపడం భరించలేని భారం -సిపిఐ

మధురవాడ అక్టోబర్ 27మనం న్యూస్ : తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలు, నిత్యావసరాల ధరలు తగ్గించాలని ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో జీవీఎంసీ 7 వ వార్డు చంద్రంపాలెం, దుర్గా నగర్ లో ఇంటి ఇంటికి కరపత్రాలు పంచే కార్యక్రమం చేపట్టారు.సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ చీకటి వెలుగుల రంగేళి... జీవితమే ఒక దీపావళి ! ఇది దీపావళి గురించి కవుల వర్ణన. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తీరు కూడా అలాగే ఉన్నట్టు అనిపిస్తోంది! ఈ దీపావళి నుండి ఉచితంగా గ్యాస్ బండలు పంపిణీ అని సామాన్య ప్రజలను ఊరిస్తూ, తాము సూపర్ సిక్స్ పథకాలను వరుసగా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నామని సంకేతాలు పంపడానికి ప్రభుత్వం ఆరాటపడుతోందని కానీ, ఇదే దీపావళి ఆనందం మాటను రాష్ట్ర ప్రజలకు కనపడని వసూళ్ల దెబ్బ కొట్టడానికి ప్రభుత్వం సిద్ధపడిందని విమర్శించారు.తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీలను గుప్పించిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకముందే విద్యుత్ ఛార్జీలను పెంచి వినియోగదారులపైన అదనపు ఆర్థిక భారాన్ని మోపడానికి సిద్ధపడిందన్నదని సుమారు 6072.86 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై రుద్దడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని వినియోగదారులంతా గోల పెడుతున్నారన్నారు. ఈ ఛార్జీల పెంపుతో ప్రతి యూనిట్ పై గరిష్టంగా 1.58 రూపాయల అదనపు భారం పడనుందని,ఈ నవంబరు నుండి 16 నెలల పాటు ఈ అదనపు ఛార్జీలను వసూలు చేస్తారని, ఇప్పటికే బియ్యం, పప్పులు, వంట నూనె ధరలు విపరీతంగా పెరిగాయని తక్షణమే విద్యుత్ చార్జీలు, నిత్యావసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం మన్మధరావు, ఏరియా కార్యదర్శి వి సత్యనారాయణ, పి వి అప్పారావు, ఎన్ రాము, కె చిన్న, పి రమణ, ఎం అప్పలనాయుడు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇళ్లల్లోనే మందుగుండు సామాగ్రి వ్యాపారం

## నిబంధనలు పాటించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం

కే కోటపాడు, ఆగస్టు 27( మనం న్యూస్): మండలంలో కొంత మంది వ్యాపారులు ఇళ్ళల్లో మందుగుండు సామాగ్రిని విక్రయించేందుకు ఏర్పాటు చేసుకున్నట్లుగా సమాచారం. దీపావళి కి టపాసులు, క్రాకర్స్ కాల్చటం సాంప్రదాయం. ఐతే ఈ సంప్రదాయాన్ని చాలా మంది వ్యాపారస్తులు అలుసుగా తీసుకొని 10 రూపాయిలు వస్తువుని వందరూపాయలు వరకూ విక్రయిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా కొందరు వ్యాపారస్తులు జనసమూహాలు మధ్య, బహిరంగ ప్రదేశాల్లో నే కాకుండా ఇళ్ళల్లో కూడా మందుగుండు సామాగ్రిని విక్రయిస్తున్నారు. నిబంధనలు ను పూర్తిగా గాలికి వదిలేస్తున్నారు. ప్రమాదాలు జరిగితే నష్టాలు కూడా భారీగా జరగడం చూస్తున్నాము. ముందుగా మందుగుండు విక్రయదారులు పలు జాగ్రత్తలు తీసుకొని, నిబంధనలు పాటిస్తే ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చు అని పలువురు ప్రముఖులు సూచన. ఐతే దీనికి సంబంధించి ఎన్నో డిపార్టుమెంటు, అధికారులు ఉన్నప్పటికీ నిబంధనలను మాత్రం పూర్తిగా అమలు చేయించలేకపోతున్నారు అని ప్రజల అభిప్రాయం. సంబంధిత అధికారులు మందుగుండు సామాగ్రి దుకాణాలు పై నిబంధనలను అమలు చేయటం లో విఫలం అవుతున్నారో లేక అధికారులు మందుగుండు సామాగ్రి వ్యాపారస్తులను ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయి.



## బీచ్‌లో "విక్టరీ ఎట్ సి" స్తూపంపై అద్భుతంగా

# లేజర్ షో నిర్వహణ

**అధిక సంఖ్యలో వీక్షించిన ప్రజలు, బీచ్ సందర్శకులు.**

**జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి. శివప్రసాద్ రాజు**






విశాఖపట్నం అక్టోబర్ 27 మనం న్యూస్: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా అక్టోబర్ 27 (ఆదివారం) సాయంత్రం 7 గంటలకు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు బీచ్ వైఎంసిఎ సమీపాన " విక్టరీ ఎట్ సీ " స్థూపముపై సౌండ్ మరియు లేజర్ ప్రదర్శన అద్భుతంగా నిర్వహించడం జరిగిందని , అధిక సంఖ్యలో ప్రజలు, బీచ్ సందర్శకులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి. శివప్రసాద్ రాజు శుక్రవారం ప్రదర్శన వద్ద పేర్కొన్నారు.




ఈ లేజర్ షోలో 1971 నౌకాదళం యుద్ధం మరియు విశాఖ నగరం యొక్క పాత్ర, యుద్ధ వీరుల సాహసాల తో పాటు దేశ చరిత్ర ను తెలిపే విధంగా అద్భుతమైన లేజర్ షో ఆదివారం నిర్వహించడమైనదన్నారు. ఈ కార్యక్రమం మూడు సంవత్సరాల పాటు జీవీఎంసీ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ప్రతి ఆదివారం ప్రజల వీక్షణార్థం ఈ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ప్రధాన ఇంజనీర్ తెలిపారు. ఇండియన్ నేవీ సహకారంతో ఇది రూపకల్పన చేయగా జీవీఎంసీ స్మార్ట్ సిటీ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రదర్శనను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు ,బీచ్ సందర్శకులు ఈ కార్యక్రమాన్ని వీక్షించడం చాలా ఆనందంగా ఉందని ఇది విశాఖపట్నం ప్రాముఖ్యతను,దేశ చరిత్రను తెలిపే విధంగా ఈ లేజర్ షో ను రూపొందించడమైనదని ప్రధాన ఇంజనీర్ తెలిపారు. ఈరోజు ఈ లేజర్ షో నిర్వహణకు సహకరించిన పోలీస్ యంత్రాంగానికి,ఇండియన్ నేవీ వారికి జీవీఎంసీ కమిషనర్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ప్రధాన ఇంజనీర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అజిత , అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) రాజ్ కమల్, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజు, సహాయక ఇంజనీర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు

# చిల్డ్రన్స్‌డే సందర్భంగా డ్రాయింగ్, వ్యాసరచన పోటీ పరీక్షలు





విశాఖపట్నం అక్టోబర్ 27 మనం న్యూస్: స్థితప్రజ్ఞ ఫౌండేషన్ స్థానిక ఆర్యవైశ్య యువజన సంఘం వాసవి భవన్లో నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా డ్రాయింగ్, వ్యాసరచన, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో విద్యార్థిని విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర పరిధిలో సుమారు 30 స్కూల్స్ నుంచి వెయ్యి మంది వరకు బాలబాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వై వి వి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుటకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. దీంతో పాటుగా నవంబర్ 3న క్విజ్, వక్తృత్వ పోటీలు, నవంబర్ 9న ఫైర్ లెస్ కుకింగ్, చెస్, సింగింగ్ పోటీలు నిర్వహించబడునని తెలియజేసినారు. కాంపిటీషన్స్ అన్ని ముగిసిన తర్వాత విజేతలకు ప్రోత్సాహకాలు ఇస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో స్థితప్రజ్ఞ ట్రస్టీ ప్రదీప, ఇతర సభ్యులు కే రామకృష్ణ, ఎన్ శివప్రసాద్, వెంకటేష్, షీలా, ప్రశాంతి, దుర్గ బాబు, భాస్కర్, ప్రవీణ్, సాయి, నవీన్, మహేష్ పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచకర్ల సందీప్**

**నియోజకవర్గం మొత్తంమీద మహిళా నాయకురాలు స్థాపించిన మొదటి జెండా కావడం గర్వకారణం - పంచకర్ల**





మధురవాడ అక్టోబర్ 27మనం న్యూస్ : జనసేన మహిళా కో-ఆర్డినేటర్ ప్రమీలారాణి ఆధ్వర్యంలో ఆరో వార్డులో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిప్రియ లే ఔట్లో ఆదివారం ఆరో వార్డు అధ్యక్షులు సంతోష్ నాయుడు అధ్యక్షతన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జనసేన భీమిలి నియోజకవర్గ ఇంఛార్జ్ సందీప్ పంచకర్ల ముఖ్య అతిథిగా పాల్గొని జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ జనసేన పార్టీ భీమిలిలో రోజురోజుకూ బలం పుంజుకుంటుంది అని అనడానికి జెండా ఆవిష్కరణలే నిదర్శణమని అన్నారు. ముఖ్యంగా మధురవాడ ప్రాంతలో ఇప్పటికే మూడు చోట్ల జెండా ఆవిష్కరణలు చేశామని, రానున్న రోజుల్లో మరిన్ని జెండా ఆవిష్కరణలు చేస్తామన్నారు. జనసేన బలోపేతానికి కృషి చేస్తున్న జనసైనికులందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.సాయి ప్రియా ప్రాంతంలో చదువుకున్న విద్యా వంతులు ఎక్కువ శాతం ఉన్నారన్నారు. ఈ ప్రాంతంలో స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. చీకటి ప్రాంతాలలో వీధి దీపాలు అమర్చి మహిళలకూ ధైర్యంగా జనసేన జెండా నిలుస్తుందాన్నారు.ప్రమీలా రాణి మాట్లాడుతూ సాయిప్రియ గడ్డ జనసేన అడ్డాగా మారనుందని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాఖరి శ్రీనుబాబు, క్రిష్ణయ్య, నక్కా శ్రీధర్, 5వ వార్డు అధ్యక్షులు దేవర శివ, పోతిన అనురాధ, సన్నాయమ్మ, కనకరావు మాస్టర్, అప్పలరాజు, చిట్టిబాబు, అనిల్ సింగ్, సుబ్రమణ్యం, దుర్గ, దత్త, సునీల్, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఇన్నింగ్స్ లో 344 పరుగులు చేసి ఆల్ అవుట్ అయినా ఆంధ్ర

## సెకండ్ ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ బరిలో దిగి 198 పరుగులు చేసిన హిమాచల్ ప్రదేశ్ అదరగొట్టిన ఆంధ్ర బౌలర్లు

మధురవాడ అక్టోబర్ 27 మనం న్యూస్ : ఆంధ్ర,హిమాచల్ ప్రదేశ్ గ్రూప్ బి రంజీ ట్రోఫీ మ్యాచ్ అదివారం విశాఖపట్నం పీఎం పాలెంలోని ఏసీఏ%–%వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో తొలి ఇన్నింగ్స్ లో ఆంధ్ర బ్యాటింగ్ బరిలో దిగి 344 పరుగులు చేసి అలౌట్ అయింది. సెకండ్ ఇన్నింగ్స్ లో మ్యాచ్ ముగిసేసరికి హిమాచల్ ప్రదేశ్ 198 పరుగులు చేసింది.





### రెండో రోజు మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ బరిలో దిగిన ఆంధ్ర

రెండో రోజు బ్యాటింగ్ బరిలోకి దిగిన ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 344పరుగులు చేసి అల్ ఔటయ్యారు.తొలి రోజు ఇన్నింగ్స్ లో గడిచిన 80 ఓవర్లకు 295 పరుగులు చేసి ఆరు వికెట్లు కోల్పోగా రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన ఆంధ్ర జట్టు 92.4ఓవర్లు లో 344 పరుగులు చేసి అల్ అవుట్ అయ్యింది.

### సెకండ్ ఇన్నింగ్స్ బ్యాటింగ్ బరిలో దిగిన హిమాచల్ ప్రదేశ్

ఆంధ్ర –హిమాచల్ ప్రదేశ్ రంజి మ్యాచ్ లో భాగంగా రెండో రోజు సెకండ్ ఇన్నింగ్స్ తో బ్యాటింగ్ బరిలో దిగిన హిమాచల్ ప్రదేశ్ జట్టు గడిచిన 65 ఓవర్లలో 198 పరుగులు చేసి నాలుగు వికెట్లు కోల్పోయింది.ముందుగా దిగిన ఓపెనర్ బ్యాట్స్మెన్లు అంతగా రాణించలేక తక్కువ పరుగులకే వికెట్ల కోల్పోయిన పరిస్థితి నెలకొంది. మిడిల్ ఆర్డర్లో దిగిన అంకిత్ ఆర్ కాల్సీ 53 పరుగులతో అర్థ సెంచరీ చేసి అవుట్ అయ్యాడు. తరువాత దిగిన ఆకాష్ పి వశిష్ఠ 52 పరుగులతో అర్థ సెంచరీ చేయగా,జట్టు కెప్టెన్ రిషి ఆర్ ధావన్ 38 పరుగులు చేసి ఇద్దరూ నాటౌట్ బ్యాట్స్మెన్లుగా మ్యాచ్ సమయం ముగిసేసరికి బరిలో నిలిచారు.



### బౌలింగ్లో సత్తా చాటినా ఆంధ్ర

బౌలింగ్ బరిలో దిగిన ఆంధ్ర జట్టు బౌలర్ కెవి శశికాంత్ తన అద్భుతమైన బౌలింగ్ తో హిమాచల్ ప్రదేశ్ పరుగులకు బ్రేకులు వేశాడు. తను వేసిన 15 ఓవర్లలో ఆరు మేడిన్ ఓవర్లు వేసి, 50 పరుగులు ఇచ్చి మూడు వికెట్లను కైవసం చేసుకున్నాడు. త్రి పూర్ణ విజయ్ ఒక వికెట్ ను సొంతం చేసుకున్నాడు. ఆంధ్ర అద్భుతమైన బౌలింగ్ తో హిమాచల్ ప్రదేశ్ పరుగులకు బ్రేకులు వేసి స్కోర్ ని నిలుపుదల చేశారు.

# జివిఎంసి లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

## జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్





విశాఖపట్నం, అక్టోబర్ 27 మనం న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం” 2024 అక్టోబరు 28 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు 28 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

# ఘనంగా ప్రసూతి,స్త్రీల వైద్యులు 58వ ప్రాంతీయ వార్షిక సదస్సు

మధురవాడ అక్టోబర్ 27మనం న్యూస్ : స్త్రీలపై హింస,డ్యూటీలో ఉన్న స్త్రీల వైద్యులపై దాడులు క్షమించరానివన్నారు. పీసీవోడీ, అండాశయ క్యాన్సర్, వైద్యులపై గర్భాశయ క్యాన్సర్ల పై ఎక్కువగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని విశాఖ నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి చెప్పారు. మధురవాడ వి కన్వెన్సన్ సెంటర్ లో ఆదివారం నిర్వహించిన విశాఖపట్నం





ప్రసూతి, స్త్రీల వైద్యులు సొసైటీ (ఓజీఎస్వి ) 58వ ప్రాంతీయ వార్షిక సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్పీవీ వేక్సిన్ ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ పట్ల కూడా అవగాహన పెంచాలన్నారు. ఇప్పటికీ సమాజంలో స్త్రీలు, బాలికలు పట్ల చిన్న చూపు ఉందని వారి ఆరోగ్య సమస్యలకు కూడా అంత ప్రాధాన్యత లభించడం లేదన్నారు. వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం అన్నారు. మారు మూల, గ్రామీణ ప్రాంతాలలో వైద్యులకు టెలీ మెడిషన్, ఇతర పద్దతులు ద్వారా వైద్య సలహాలు ఇచ్చే ఏర్పాట్లు చెయ్యాలన్నారు. విశాఖలో చెన్నై, హైదరాబాద్ వంటి సిటీలతో సమానంగా వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, విశాఖ గైనిక్ కేర్ హబ్గా ఉందని, వైద్య రంగంలో నగర ప్రతిష్ట మరింత పెంచడానికి అంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. గౌరవ అతిధి ఎఫ్వోజీఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జయదీప్ టాంక్ వైద్యుల ముందు ఉన్న సవాళ్లు, వివిధ రకాల వైద్య విధానాలు గురించి వివరించారు. మెడికల్ చట్టాలు ప్రజలకు ఉపయోగ కరంగా ఉండాలన్నారు. డాక్టర్ జీవి రామరాజు ఐవీఎఫ్ లో నూతన వైద్య విధానాలు గురించి వివరించారు.

ఓజీఎస్వి అధ్యక్షుడు డాక్టర్ వైఎల్ నరసింగరావు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ కిరణ్మయ్ గొట్టాపు, డాక్టర్ ఐ. వాణి, డాక్టర్ సంధ్యా దేవి, డాక్టర్ స్వామిని, డాక్టర్ గీతావందన, డాక్టర్ పద్మావతి నాయుడు. డాక్టర్. శిరీషరాణి, డాక్టర్. విద్యారమ తదితరులు పలు అంశాలుపై ప్రసంగించారు. ఇందులో సీనియర్ వైద్యులు డాక్టర్ శశిప్రభ, డాక్టర్ కృష్ణమ్మ, డాక్టర్ సుబ్బరాజు, డాక్టర్ టి. రాధ, డాక్టర్ టి. పద్మావతి, డాక్టర్ సీతారామరాజులు పాల్గొన్నారు.

## పంచకర్ల తో సింహాచలం దేవస్థానం ఈవో త్రినాధ రావు భేటీ



విశాఖపట్నం అక్టోబర్ 27 మనం న్యూస్: జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబుని మర్యాద పూర్వకంగా సింహాచలం దేవస్థానం ఈవో త్రినాధ రావు ఆదివారం కలిశారు. సింహాచలం దేవస్థానం యొక్క ఆలయ వేద పండితులతో ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదం మరియు వారి చిత్ర పటాన్ని అందజేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఆనంద్ కుమార్,విక్రమ్, నాయుడు పాల్గొన్నారు

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దంపతులు



విశాఖపట్నం అక్టోబర్ 27 మనం న్యూస్: సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారిని శనివారం ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శ నం అనంతరం ఎమ్మెల్యే దంపతులకు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ ఏఈఓ ఆనంద్ కుమార్ స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని ఎమ్మెల్యే విజయ్ కుమార్ దంపతులకు అందజేశారు.

## హెూటల్ పార్క్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



విశాఖపట్నం అక్టోబర్ 27 మనం న్యూస్: విశాఖపట్నం ద్వారకా నగర్ 3వ లైన్ లో "హెూటల్ పార్కును" దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. నూతన హంగులతో ఏర్పాటు చేశామని హెూటల్ యాజమాన్యం తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వంశీకృష్ణ 41వ వార్డులో పర్యటన



విశాఖపట్నం అక్టోబర్ 27 మనం న్యూస్: విశాఖ జీవీఎంసీ వారిది 41 వార్డులో దక్షిణ నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ జోనల్ కమిషనర్ రాము, ప్రభుత్వ సిబ్బంది తో కలసి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నేరుగా కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్ లో జరగాల్సిన అభివృద్ధి పనులు పై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వార్డులో పలు సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి వచ్చాయి. ముఖ్యంగా జె . ఎన్ యు ఆర్ ఎం కాలనీ లో పూర్తైన కళ్యాణ మండపం ప్రారంభించాలని , జె ఎన్ యు ఆర్ ఎం కాలనీ లోరోడ్లు , కాలువలు మరమ్మతులు చేయాలని,శాని టేషన్ సమస్యలు అధికంగా ఉన్నాయని, జెఎన్‌యుఆర్‌ఎం కాలనీలో 342 ఇళ్ళల్లు కు మరమ్మతులు చేయుటకు అవకాశం కల్పించాలని , పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు అర్హులైన నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు కు అవకాశం కల్పించాలని, బిషప్ మరియదాస్ కల్యాణ మండపం సమస్య పరిష్క రించి అందుబాటులోకి తీసుకురావాలని , ఎర్రగడ్డ ఆధునికరించి, వర్షాకాలంలో సమస్య రాకుండా చూడా లని, గడ్డలలో పూడిక తీతులు క్రమం తప్పకుండా తీయించాలని ,హెూల్‌సేల్ వెజిటేబుల్ మార్కెట్ కు ఆరిలోవ ప్రాంతంలో పది ఎకరాలు కేటాయించాలని , కొన్ని ప్రాంతాల్లో పోలీస్ పీకెట్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎమ్మెల్యే వంశీ గారికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించగా, పూర్తికాని కొన్ని పనులు పట్ల అధికారులతో మాట్లాడి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిన పనులను కార్యచరణ రూపొందించి త్వరలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. వార్డులో నిరంతరం యూజిడి పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీస్ అధికారులు,స్థానిక టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు ప్రజల పాల్గొన్నారు

# వైస్ ప్రిన్సిపాల్‌ను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి



### మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలి

ముంచంగిపుట్టు అక్టోబర్ 27 (మనం న్యూస్) : అల్లూరి జిల్లా అరుకు ఏపీఆర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బద్నయక్ ప్రవీణ్ కుమార్ మృతికి కారణమైన వైస్ ప్రిన్సిపల్ వై నరసింహం ను కఠిన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని, మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని 10 లక్షల ఎక్స్గ్రేసియా చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం ఎస్ ఎఫ్ ఐ మహిళ సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల స్థానిక గెస్ట్ హౌస్ నుండి పోలీసు స్టేషన్ బస్ స్టాప్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు.ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కె నర్సయ్య,లక్ష్మీపురం సర్పంచ్ కె త్రినాద్ మహిళా సంఘం మండల అధ్యక్షులు ఈశ్వరి మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయితీ పొలిపుట్ గ్రామస్థులు బోడ్నాయక్. ఈశ్వర్ నీలమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్ అరుకువేలి ఏపీఆర్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్నాడు గత వారం రోజుల క్రితం పాఠశాల



వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ పై భౌతిక దాడి చేశారని, తల శరీరం పై గట్టిగా కౌకు దెబ్బలు తగలడంతో స్పృహతపి పడిపోవడంతో విషయం తెలుసుకొన్న తల్లి తండ్రుల పాఠశాలకు వెళ్లి గట్టిగా నిలదీయగా అరుకులో వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ లో చేర్చారు. ఆరోగ్యం విషమించి శుక్రవారం మరణించారు. ఆశ్రమ పాఠశాలలో తరచు విద్యార్థులు మరణిస్తున్న ఐటీడీఏ అధికారులు జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమని విద్యార్థులు చనిపోతున్న కనీసం సమగ్ర విచారణ జరపడం లేదని ఆశ్రమల్లో హెల్త్ అసిస్టెంట్ నియమించాలని, హెల్త్ అసిస్టెంట్ లేకపోవడం వలన అనేకమంది విద్యార్థులు చనిపోతున్న ఆశ్రమ పాఠశాలలో సరైన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ప్రవీణ్ కుమార్ మృతి గల కారణాలు వెంటనే సమగ్ర విచారణ జరిపించి వైస్ ప్రిన్సిపాల్ పై తక్షణ చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని కుటుంబానికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ విద్యార్థుల మృతిపై అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంపై భవిష్యత్తులో పెద్ద ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కె శంకర్ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు వి లైకోన్,పి రాందాస్, కె శ్రీను,జె బాలరాజు,అర్ దేవన్న తదితరులు పాల్గొన్నారు.